క్లుప్తంగా

చురుగ్గా పంటబోదె తవ్వకం పనులు



పేరుపాలెంలో పంటబోదె తవ్వకం పనులు పరిశీలిస్తున్న ఏపీఓ శ్రీనివాస్

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో పంట బోదెతవ్వకం పనులు చురుగ్గా సాగుతు న్నాయి. మొగల్తూరులోని నక్కావారిపాలెం, పాలకమ్మ చెరువు, కేపీ పాలెం నార్త్, పేరు పాలెం నార్త్, సౌత్ గ్రామాల్లోని పంట బోదె తవ్వకం పనులు చేపట్టారు. శుక్రవారం పేరు పాలెం సౌత్ గ్రామంలో చేపట్టిన తవ్వకం పనులను ఏపీఎం వై.శ్రీనివాస్ పరిశీలించారు. ప్రధాన కాలువలు వదిలే లోపులో పంట బోదె తవ్వకం పనులు పూర్తి చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.

క్రీస్తు బోధనలు సన్మార్గంలో నడుపుతాయి



బహుమతులు అందిస్తున్న ఎస్సీ కమిషన్ సభ్యుడు ఆనంద్ ప్రకాశ్

పెనుగొండ: స్తు బోధనలు సమాజాన్ని సన్మార్గం లో నడపడానికి ఎంతో దోహదపడతాయని, ముఖ్యంగా యువత క్రీస్తున్న బోధనలు పాటిం చాలని రాష్ట్ర ఎస్సీ కమిసభ్యుడు చెల్లెం ఆనంద్ ప్రకాష్ అన్నారు. మూడు రోజుల పాటు వల్లూరు శివారు నీరుల్లి పాలెంలో లూథరన్ చర్చిలో సండే స్కూల్ పిల్లల వెకేషన్ బైబిల్ క్లాసులు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో గెలు పొందిన చిన్నారులకు శుక్రవారం బహుమతులు అందించారు. చిన్న వయస్సు నుంచి క్రీస్తు బోధ నలు అనుసరించాలన్నారు. తద్వారా క్రీస్తు నేరి ్న మార్గంలో నడవడం అలవరచాలన్నారు. 200 మంది చిన్నారులకు బైబిల్ క్లాసులు నిర్వహించి వారికి ఎన్నో విషయాలు తెలియపర చడం అభినందనీయమన్నారు. శిక్షణ తరగతులు ఏర్పాటు చేసిన యూత్‌ను, గ్రామస్తులను అభి నందించారు. కార్యక్రమంలో పాస్టర్లు జి క్రాంతి కుమార్, ఇర్మియ సంఘ పెద్దలు శ్యాంబాబు, నక్షత్రరావు, మోహనరావు, దాసరి ప్రసన్న తదిత రులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు



వేసవి విజ్ఞాన తరగతులకు హాజరైన విద్యార్థులు

నరసాపురం: స్థానిక గ్రేడ్–1 శాఖా గ్రంథాల యంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిక్షణా శిబి రంలో శుక్రవారం పిల్లలకు డ్యాన్స్, డ్రాయింగ్ అంశాలపై శిక్షణ ఇచ్చారు. అలాగే పిల్లలతో యోగాసనాలు వేయించారు. తెలుగు టు ఇం గ్లీష్ ట్రాన్స్‌లేషన్, చెస్ వంటి ఆటలు నేర్పిం చారు. ఈ వేసవి విజ్ఞాన తరగతులకు మంచి స్పందన వస్తోందని, ప్రతీరోజు తరగతులకు వచ్చేవారి సంఖ్య పెరుగుతుందని లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి చెప్పారు.

నేడు యాళ్లవానిగరువులో గడపగడపకు మన ప్రభుత్వం

పాలకొల్లు అర్బన్: పట్టణంలో విలీనమైన యాళ్లవానిగరువులో శనివారం ఉదయం ఏడు గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడు దల చేశారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఇసుక లోడు లారీ



ముందుభాగం దెబ్బతిన్న ఇసుకలోడు లారీ

పెనుమంత్ర: మండలంలో వెలగలేరు పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు మార్జిన్‌లో పార్కింగ్ చేసిన ఆక్వాఫీడ్స్ లోడుతో ఉన్న లారీని వెనుక నుంచి ఇసుకలో డుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోయినప్ప టికీ ఇసుక లారీ ముందుభాగం పూర్తిగా ధ్వంస మైంది. ఆగిఉన్న లారీ వెనుకభాగం స్వల్పంగా దెబ్బతింది. ఇసుకలోడు లారీలో క్లీనర్ లేకపోవ డంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ఏలూరు జిల్లా కలిదిండికి చెందిన ఇసుకలారీ ఓనర్ చిట్టూరి సు. దీర్‌కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు పెనుమంత్ర పోలీసులు కేసు నమోదు చేశారు.

రూ.6.50 కోట్లతో కాలువల ఆధునికీకరణ

- వేసవిలోనే పనులు పూర్తి
- చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



ప్రధాన పంటకాలువ పూడికతీత పనులు ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: నియోజకవర్గంలో రూ.6.50 కోట్లతో కాలువలను ఆధునికీకరించే 35 పనులు చేపడుతు న్నట్టు ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. నరసాపురం నుంచి సీతారామపురం వరకూ రూ.28 లక్షలతో చేపట్టిన నరసాపురం–నిడ దవోలు ప్రధానపంట కాలువ పూడికతీత పనులకు 29వ వార్డు మేదర్ల వంతెన వద్ద శుక్రవారం సాయం త్రం ముదునూరి పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ వేసవిలో నియోజకవర్గంలోని అన్ని కాలు వల్లో పూడికతీత పనులు చేపట్టి పూర్తి చేస్తామ న్నారు. కాలువలు వదిలే నాటికి పనులు పూర్త య్యేలా చర్యలు చేపట్టామని చెప్పారు. కాలువగట్లు పటిష్టత వంటి కొన్ని పనులు కాలువలకు నీళ్లు వది లిన తరువాత చేయాల్సి ఉందన్నారు. ఆ పనులు కూడా సకాలంలో పూర్తి చేస్తామని చెప్పారు. దివం గత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి డెల్టా ఆధునీకరణ పనలకు అప్పటిలో శ్రీకారం చుట్టారని చెప్పారు. ఆయన మృతితో పనులు కొన్ని పెండిం గ్‌లో పడ్డాయని వివరించారు. రైతులకు ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ఈ వేసవిలో కాలువలు, ప్రధాన డ్రెయిన్స్ ఆధునీకీరణకు భారీగా నిధులు మంజూరు చేసిందని చెప్పారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటర మణ, జడ్పీటీసీ తిరుమాని బాబ్జి, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు మునూడి రత్నం, యార్లగడ్డ రవి, కౌన్సిలర్లు బర్రి జయరాజు, కావలి నాని, ద్వారా ప్రసాద్, గొల్ల జయరాజ్‌సింగ్, జిల్లెళ్ల దిలీప్, పార్టీ మండల అధ్య క్షుడు దొంగ మురళీకృష్ణ, యూత్ అధ్యక్షుడు చద లవాడ మెర్లిన్, కడలి రాంబాబు, అడిదల శరత్, కేసీఆర్ తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి

జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాలు వేగం చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు హౌసింగ్‌శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ముదునూరి తన కార్యాలయంలో హౌసింగ్‌శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొన్నిచోట్ల గృ హనిర్మాణాలు ఆశించిన స్థాయిలో జరగకపోవడంపై ముదునూరి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రకాల మోడల్ గృహాల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయలని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ వేసవి ముగిసే నాటికి గృహనిర్మాణాల్లో పురోగతి కనిపించాలని చెప్పారు. ఈ సమావేశంలో హౌసిం గ్ ఈఈ సిద్ధాంతి, డీఈ పి.వెంకటేశ్వరరావు, ఏఈ రవీంద్ర, ఎంపీడీఓ శివప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.

నేడు వలంటీర్లకు సత్కారం

నరసాపురం: నరసాపురం నియోజకవర్గానికి సం బంధించి పట్టణంలోని అల్లూరి సాంస్కృతిక కేం ద్రంలో శనివారం సాయంత్రం 4 గంటలకు వలం టీర్లకు వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొంటారని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గంలో వలంటీర్లంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

నేటి సాయంత్రం మంచినీటి సరఫరా బంద్

నరసాపురం: హెడ్ వాటర్ వర్క్స్‌లో మరమ్మతుల కారణంగా శనివారం సాయంత్రం పూట కుళా యిల ద్వారా ఇచ్చే మంచినీటి సరఫరా నిలిపివేస్తు న్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం పూట వచ్చే మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఆదివారం నుంచి యథావిధిగా రెండుపూటలా సర ఫరా కొనసాగిస్తామని వివరించారు.

పెనుమంచిలి అభివృద్ధికి కృషి



తూర్పుపాలెంలో శ్రీరంగనాథరాజుకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

పెనుగొండ: పెనుమంచిలి అభివృద్ధికి నిధులు కేటా యించి కృషి చేస్తానని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం తూర్పుపాలెం కార్యాలయంలో పెనుమంచిలిలో రహదారి, డ్రెయినేజీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం సమరి ్పంచారు. గ్రామంలో ఇటీవలే రూ.20ల క్షలతో రహ దారులు, డ్రెయినేజీ నిర్మాణాలు పూర్తి చేశామ న్నారు. దీంతో పాటు కమ్యూనిటీ భవన నిర్మా ణాలకు నిధులు మంజూరు చేశామని వివరించారు. త్వరలోనే మరిన్ని నిధులు కేటాయించడానికి ప్రతి పాదనలు చేస్తామన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరి ష్కరించి గ్రామాభివృద్ధికి పాటు పడతానన్నారు.

అదుపులోకి రైతుల సమస్యలు

నియోజకవర్గంలో రైతుల సమస్యలు అదుపులోకి వస్తున్నాయని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం పార్టీ నాయకులతోనూ, పలువురు రైతు లతోనూ సమీక్షించారు. అకాల వర్షంతో పలువురు రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. వారందరినీ ఆదుకోవడానికి జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు అధి కారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. నిత్యం రైసుమిల్లర్లు, అధికారులతో సమన్వయంతో ముం దుకు సాగారన్నారు. అదేవిధంగా ఆచంట నియోజ కవర్గంలో రైతులకు గోనే సంచులు ఇబ్బందులు లేకుండా ఇతర ప్రాంతాల నుంచి గోనే సంచులు తీసుకువచ్చి ఇచ్చామన్నారు. మరికొందరికీ విడతల వారీగా అందుతాయన్నారు. రైతులు ఎవరూ ఆం దోళన పడవద్దని, రైతులకు ఎప్పటికీ అండగా నిలు స్తామన్నారు. కార్యక్రమంలో పెనుమంత్ర ఎంపీపీ కేఎస్‌వీ నారాయణ రెడ్డి(వాసు), పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, పార్టీ నాయకులు పెనుమత్స విశ్వనాథరాజు, గణేషుల సుబ్బారావు, కొవ్వూరి చిన్న, గుబ్బల వీర బ్రహ్మం, మేడిచర్ల పం డు, పాలసత్తి రాజా తదితరులు పాల్గొన్నారు.

భూపయ్య చెరువులో చలివేంద్రం ఏర్పాటు

పోడూరు: జిన్నూరు శివారు భూపయ్యచెరువులో పాలకొల్లు–మార్టేరు రహదారి పక్కన గ్రామానికి చెందిన గుండా కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్ర వారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. గత కొద్దిరోజులుగా తీవ్రస్థాయిలో ఎండలు ఉండడంతో ప్రయాణికులు, గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కిరణ్‌కుమార్ తెలిపారు.

ఆలయ నిర్మాణానికి అనుకూలంగా కోర్టు తీర్పు



పాలమూరులో పునర్నిర్మిస్తున్న ఆలయం

పాలకొల్లు అర్బన్: మండలంలోని పాలమూరు గ్రామంలో భక్తుల ఆధ్వర్యంలో పునర్నిర్మిస్తున్న శ్రీ మురళీకృష్ణ ఆలయం అక్రమ కట్టడమని, దాన్ని వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ పంచదార వెంకట లక్ష్మీ నారాయణస్వామి నాయుడు హైకోర్టులో వేసిన అప్పీల్‌ను డివిజన్ బెంచ్ కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింని వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పణతుల వీరాస్వామి శుక్రవారం విలేకరులకు తెలిపారు. 1987లో గ్రామంలో శ్రీ మురళీకృష్ణ ఆలయం నిర్మించామని, అయితే గ్రామ ప్రజల విరాళాలతో అందరి అభిప్రా యాలకు అనుగుణంగా శిథిలమైన ఆలయాన్ని పునర్నిర్మించేందుకు గత ఏడాది ఆగస్టులో శంకుస్థా పన చేశామన్నారు. ఆ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ వెంకట లక్ష్మీ నారాయణస్వామి నాయుడు పంచాయతీ తీర్మానం లేకుండా గ్రామం లో వైఎస్సార్ సీపీ నాయకులు దౌర్జన్యంగా, అక్రమంగా కట్టడాన్ని నిర్మిస్తున్నారని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారన్నారు. ఈ పిటిషన్‌లో తనతో పాటు జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను కూడా బాధ్యులను చేశారన్నారు. అక్రమ కట్టడాన్ని తక్షణం నిలిపివేయాలని సర్పంచ్ ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు సింగిల్ బెంచ్ గత నెల 19న సర్పంచ్ వేసిన పిటిషన్ కొట్టివేసిందన్నారు. సిం గిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును ఛాలెంజ్ చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారన్నారు. ఈ అప్పీల్‌ను న్యాయమూర్తులు గురువారం వర్చ్యువల్ విధానంలో విచారణ చేపట్టారని, విచారణ అనం తరం ఆలయానికి అనుకూలంగా న్యాయమూర్తులు తీర్పు చెప్పారన్నారు. అంతేకాకుండా భక్తుల మనో భావాలు దెబ్బతినే విధంగా ఇలాంటి కేసులను కోర్టుల వరకు తీసుకురావద్దని పిటిషన్ వేసిన సర్పం చ్‌ని మందలించారని వీరాస్వామి విలేకరులకు తెలి పారు. గ్రామంలో శిథిలమైన శ్రీ మురళీకృష్ణ ఆలయం నిర్మిస్తుంటే అది అక్రమ కట్టడమంటూ గత ఆరు నెలలుగా తమ వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతినే విధంగా సర్పంచ్ వెంకట లక్ష్మీ నారాయణస్వామి నాయుడు పత్రికలు, సోషల్‌మీ డియాలో అల్లరి చేశారని వీరాస్వామి ఆవేదన వ్యక్తం చేశారు.

వేగంగా వాటర్ ట్యాంక్ నిర్మాణం



మేడపాడులో నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్

యలమంచిలి: మేడపాడు గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు నిర్మిస్తున్న అదనపు వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మేడ పాడు గ్రామంలో ప్రధాన మంచినీటి చెరువు వద్ద, గ్రామ సచివాలయం వద్ద, సాకావారిపేటలో మొత్తం మూడు వాటర్ ట్యాంకులు ఉన్నాయి. ఈ ట్యాంకులకు దూరంగా కలెక్టర్ వారి వీధి, గరువు, ఇందిరమ్మ కాలనీలు ఉండడంతో ఆ ప్రాంతాలకు కుళాయి నీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. దీంతో స్థానిక సర్పంచ్ గంటా శాంతకుమారి, సొసైటీ త్రిసభ్య కమిటి చైర్మన్ గుర్రాల వెంకట్రావు, ఎంపీటీసీ డేగల సూర్యప్రభల అభ్యర్థన మేరకు జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ జేజేఎం పథకంలో రూ.40 లక్షలు మంజూరు చేయించారు. ఈ నిధులతో గ్రామంలోనే ప్రభుత్వాసుపత్రికి దగ్గరలో ఉన్న తామర చెరువు వద్ద 40 వేల లీటర్ల సామర్థ్యం తో మరో వాటర్ ట్యాంకు నిర్మాణం ప్రారంభిం చారు. ప్రస్తుతం ఈ పనులు శరవేగంగా జరుగుతు న్నాయి. నెల రోజుల్లో ట్యాంకు నిర్మాణం పూర్తి చేయిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మర్రిపూడి సురేష్ బాబు తెలిపారు. వాటర్ ట్యాంకు నిర్మాణం పూర్తయ్యాక ప్రధాన మంచినీటి చెరువు నుంచి ఈ వాటర్ ట్యాంకుకు పైపులైన్ వేసి గరువు, కలెక్టర్ వారి వీధి, ఇందిరమ్మ కాలనీకి తాగునీరు అం దిస్తామని ఆయన వివరించారు.

అడ్వకేట్ మోతీలాల్‌కు అభినందనలు

పోడూరు: పాలకొల్లు బార్ అసోసియేషన్ కోశాధికా రిగా ఎన్నికైన అడ్వకేట్ నేలపాటి మోతీలాల్‌ను శుక్రవారం పలువురు అడ్వకేట్‌లు, పాత్రికేయులు కలిసి అభినందనలు తెలిపారు. పోడూరు గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, వైస్ఎంపీపీ ఇం దుకూరి సీతారామరాజు, ఎంపీటీసీ పోడూరి నాగ రాజారావు, ఉప సర్పంచ్ శీలబోయిన జయరామ కృష్ణ తదితరులు మోతీలాల్‌ను అభినందించారు.

పోస్టల్ సిబ్బందికి కంటి పరీక్షలు

సాక్షి, భీమవరం: స్థానిక హెడ్‌పోస్టాఫీసులో శుక్ర వారం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించినట్లు పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ పి.బాలసుబ్ర హ్మణ్యం చెప్పారు. ఈ శిబిరంలో మ్యాక్స్‌విజన్ కం టి ఆసుపత్రి వైద్యులు 60మంది పోస్టల్ సిబ్బందికి పరీక్షలు చేశారన్నారు. కంటి ఆరోగ్యానికి సంబం ధించిన సలహాలు, సూచనలు చేసినట్లు బాలసుబ్ర హ్మణ్యం తెలిపారు.

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి



నరసాపురం బస్టాండ్ సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం



మొగల్తూరులో సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నరసాపురం: కామ్రేడ్ పుచ్చలపల్లి సుంద రయ్య వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలో పలు ప్రాంతాల్లో నిర్వహించారు. మీరా స్మారక గ్రంథాలయం విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో చలివేం ద్రం ప్రారంభించారు. కమ్యూనిస్ట్ పార్టీ యోధుడిగా, ఎంపీగా ఆయన సాగిం చిన నిరాడంబర జీవితాన్ని నాయకులు గుర్తు చేశారు. విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, సీపీఎం నాయకులు మంచిలి నీలకంఠం, బూడిద జోగేశ్వరరావు, పొన్నాడ రాము, నోమల కొండ పాల్గొ న్నారు. వీవర్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో 23వ వార్డులో సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో సంఘ నాయకులు కనకం ప్రసాద్, వాసా రామలింగ్, దేశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి పుచ్చలపల్లి

మొగల్తూరు: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య అని ఆయనను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకో వాలని సీపీఎం సీనియర్ నాయకులు ఆదూరి సాంబమూర్తి అన్నారు. శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పురస్క రించుకుని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేదల కోసం వం దలాది ఎకరాలు దానం చేసిన వ్యక్తిని, ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యడ్ల చిట్టిబాబు, మువ్వల రాజారావు, కొత్తపల్లి నాగరాజు, కడలి ఏడుకొండలు, చిలకలపూడి నాగేశ్వరరావు, అడ్డాల ఏడుకోండలు, చల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం



బొండాడలో నూతనంగా వేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న దృశ్యం

కాళ్ల: బొండాడ గ్రామంలో ప్రజలు ఎదుర్కొం టున్న లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించామని గ్రామ సర్పంచ్ మన్నే వరలక్ష్మి నాగరాజు తెలిపారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం ప్రారంభించారు. బొండాడ గ్రామంలో చినపేట నుంచి లంకరోడ్డుకు వెళ్లే మార్గంలో ఉన్న 5, 7 వార్డుల్లో లో వోల్టేజ్ సమస్యతో బాధపడుతు న్నారు. స్థానికుల సమస్యను దృష్టిలో ఉంచుకుని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు ఆదేశాలతో అధికారులు 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు ఉండి ఏఎంసీ మాజీ చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు మన్నే నాగరాజు తెలి పారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో ఆప్రాంతం లో లోవోల్టేజ్ సమస్య తీరనుందన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం



ఎన్నార్పీ అగ్రహారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఏవీ అప్పారావు

ఉండి: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వ హిస్తుందని ఎంపీడీఓ ఏవీ అప్పారావు తెలిపారు.శు క్రవారం ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఎం పీడీఓ పరిశీలించారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీరు, రోగుల వివరాలను అందిస్తున్న సేవలు, టెస్ట్‌లు వీటిపై వైద్యాధికారులు, సిబ్బందిని వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఇంటికి వచ్చి సేవలు అందించడం ఏ ఒక్కరూ ఊహించని విషయమ న్నారు. కానీ నెలలో ఒకటి లేదా రెండుసార్లు ప్రభుత్వ డాక్టర్ ఇంటికి వచ్చి పరీక్షలు చేయడం లేదా వైద్య సహాయం అందిస్తారన్నారు. ఇది ప్రజారో గ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయమన్నారు .కాబట్టి ప్రజలంతా ముఖ్యంగా గ్రామీణ ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు వైద్యుని సలహాలు తీసు కోవాలన్నారు. దీర్ఘకాలిక రోగులు, గర్భిణులకు ఈ కార్యక్రమం మరింత ప్రయోజనకరమన్నారు. కార్య క్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది, సచివాలయ అధి కారులు, 104 వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలపై నిరసన

పాలకోడేరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఇళ్ల స్థలాల పంపిణీపై చేసిన విమర్శలను డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం పాలకోడేరు మండలం వేంద్రలో పీవీ ఎల్ వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో, నాయకులతో కలిసి స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.. కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు, సర్పంచ్ కడలి నాగేశ్వరి, చేకూరి నరేంద్ర రాజు ,ఎంపీటీసీ సభ్యులు పాలా జ్యోతి, షేక్ పాపా సాహెబ్, కె.వెంకటనాగలక్ష్మి, కొత్తపల్లి స్వాతి, తంగేళ్ల మంజుల, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మి తులసి, గుండు నాగే శ్వరరావు సాగిరాజ హరివర్మ, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి

ఉండి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షంగా నిలిచి వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తే అవి శవాలు పూడ్చుకోవడానికి కూడా సరి పోదు అంటూ పేదలను హేళన చేసినందుకు మాజీ సీఎం చంద్రబాబునా యుడు పేదలకు క్షమాపణలు చెప్పాలంటూ వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి బడుగు బాలాజీ పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఇళ్ల స్థలాలు పేదలకు ఇస్తే పెత్తందారీ మనస్తత్వం కలి గిన చంద్రబాబు పేదారి ఆత్మాభిమాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం బాధాకరమని పేర్కొన్నారు. దీనిని ఖండిస్తున్నామని తెలిపారు. చం ద్రబాబు తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని పేదలకు క్షమాపణలు చెప్పక పోతే వచ్చే ఎన్నికల్లో చావుదెబ్బ తప్పదని హితవు పలికారు. పేదలకు అమరావతిలో స్థలాలు ఇవ్వడాన్ని ఓర్చుకోలేకపోతున్న చంద్రబాబు పేద లను అడ్డుపెట్టుకుని దోచుకుని తిన్నారని మండిపడ్డారు.

సుందర్ ఫౌండేషన్ కార్యాచరణ సదస్సు

సాక్షి, భీమవరం: సుందర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు సేవాకా ర్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సంస్థాపక అధ్యక్షుడు జిజె సుందర్‌రావు అన్నారు. భీమవరం ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీక ళాశాలలో శుక్రవారం ఫౌండే షన్ కార్యచరణ సదస్సులో ఆయన మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు, అవగాహన సదస్సులు నిర్వహించడమే కాక అనాథలకు విద్యాబు ద్ధులు నేర్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీకాంతం, లయన్స్‌క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరీ కొమ్ముల మురళీకృష్ణ, కోన జోసెఫ్, కాకుమాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.